తెలంగాణ
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 194 గురువారం 22 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5




## భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం

♦ పర్యాటకంగా నేలకొండపల్లి అభివృద్ధి: మంత్రి

ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ

మిగతా 2లో...

# పారదర్శకంగా... వేగంగా భూసేకరణ

- ఏరోజుకారోజు...వివరాలు అందించాలి
- దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా
- ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు

మిగతా 2 లో

# ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

▸▸ సత్తాకు ఇది నిదర్శనమని...అభినందించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారీ ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్‌ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి

మిగతా 2లో...

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

➤ రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం
➤ యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర

2 లో

రూ.2 లక్షల రుణమాఫీ హామీ

# బూటకం

- రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
- ప్రభుత్వం అర్ధసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. గురువారం అన్ని మండల కేంద్రాల్లో

2 లో

తుంగభద్ర జలాశయానికి భారీగా వరద

# ప్రవాహం

కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : కర్నూలు జిల్లాలోని తుంగభద్ర జలాశయా నికి వరద ప్రవాహం కొనసాగు తోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం1.633 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1625.70 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు లోకి ఇన్ ఫ్లో 36,370 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 8,658 క్యూ సెక్కులు అని అధికారులు వెల్లడించారు. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలుగా అని చెప్పారు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 78.803 టీఎంసీలు అని వివ రించారు. మరోవైపు జిల్లాలోని గాజుల దిన్నె ప్రాజెక్టుకు కూడా వరద పోటెత్తింది. ఇన్ ఫ్లో 30 వేల క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని ఇంజనీర్లు అంచనా వేశారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

- పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి
- పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను

మిగతా 2లో...

# వివేకా హత్య కేసులో కీలక మలుపు

♦ గజ్జల ఉదయ్ కుమార్‌కు షరతులతో బెయిల్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఎ6 నిందితుడిగా ఉన్న

▸▸|మిగతా 2వ పేజీలో..

శ్రీరాంసాగర్‌కు భారీగా

# వరదనీరు

నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంటు న్నాయి. తాజాగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌లోకి 10,591 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కాకతీయ కాలువ ద్వారా 2,465 క్యూసెక్కుల నీటిని కిందకు విడుద చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం1082 అడుగు లు ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సమార్థ్యం 80.5 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 50.70 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## పదునెక్కుతున్న మోదీ వ్యూహప్రతివ్యూహాలు

కంసుడిని కృష్ణుడు హతమార్చకపోతే కృష్ణుడిని హతమార్చేందుకు కంసుడు తన ప్రయత్నాలను మానుకునేవాడు కాదని భాగవతంలో దశమస్కంధం చదివిన వారికి అర్థమవుతుంది. రాజకీయాలు కూడా అదే విధంగా ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలియనిది కాదు. లోక్‌సభలో బీజేపీ మెజారిటీ 240 సీట్లకు తగ్గిపోయినప్పటి నుంచీ కొంచెం వెనక్కు తగ్గినట్లు కనపడిన మోదీ స్వాతంత్ర్య పర్వదినం నుంచే తన ఆయుధాలు సంధించడం ప్రారంభించారు. దీనిని బట్టి ఆయన తన సహజ లక్షణాలు కోల్పోలేదన్న విషయం అర్థమవుతోంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లడైన మరుసటి రోజు నుంచీ ఇండియా కూటమి తగ్గేదే లేదన్నట్లుగా కొదమసింహంలా దూకుడు ప్రదర్శిస్తూ మోదీ సేనను ఆత్మరక్షణలో పడేసేందుకు ప్రయత్నించడం ప్రారంభించింది. ఇటీవల ముగిసిన 18వ లోక్‌సభ తొలి సమావేశాల్లో రాహుల్ నేతృత్వంలో ఇండియా కూటమి అవకాశం దొరికినప్పుడల్లా ప్రభుత్వంపై దాడిని తీవ్రతరం చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగానికి అడుగడుగునా అడ్డుతగిలేందుకు రాహుల్ గాంధీ స్వయంగా సారథ్యం వహించారు. ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాల వ్యవహార శైలితో అనేక సందర్భాల్లో సభాపతులు నిరాశా నిస్పృహలకు గురికాగా, అధికారపక్ష పెద్దలు చేష్టలుడిగిపోయారు. చివరకు శక్తి కూడదీసుకుని అనురాగ్ ఠాకూర్, నిర్మలా సీతారామన్‌తో పాటు ఒకరిద్దరు బీజేపీ నేతలు ప్రతిపక్షంపై విరుచుకుపడకపోతే, తొలి సమావేశాల్లో ప్రతిపక్షాలకు తిరుగులేకుండా పోయేది. నీట్ ప్రశ్నపత్రాల లీక్, కుల గణన, కనీస మద్దతు ధర, మణిపూర్‌తో పాటు అనేక అంశాలు ప్రతిపక్షాలకు ఆయుధాలయ్యాయి. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వమే సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించేందుకు ముందుకు రావడం మారిన పరిస్థితులకు నిదర్శనం. పార్లమెంట్ సమావేశాలు ముగిశాయో లేదో, ఆగస్టు 10న అదానీ స్టాక్ మార్కెట్ వ్యవహారంలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన తాజా అంశాలతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. అదానీ గ్రూప్ సంస్థలు తమ షేర్లను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించిన విదేశీ నిధుల్లో సెబి చైర్మన్, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని వచ్చిన ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ ఆరోపణలపై జేపీసీ ఏర్పాటుకు డిమాండ్ చేసింది. అదే సమయంలో కులజనగణన. రిజర్వేషన్లపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. మరో మూడు నెలల్లో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు కమలనాథులను చీకాకు పెట్టేందుకు ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని నిర్ణయించాయి. కాని మోదీని కూడా తక్కువ అంచనా వేయలేం. ఆగస్టు 15న ఎర్రకోట ప్రసంగంతో ఎదురుదాడి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతోంది.

ఈ ప్రసంగంలో ఆయన రెండు కీలకాంశాలను ప్రకటించారు. అవినీతిపై తాను ప్రకటించిన యుద్ధాన్ని తీవ్రతరం చేస్తానని మోదీ చేసిన వ్యాఖ్యలు గత అయిదేళ్లుగా అనేకమంది ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న ఏజెన్సీల చర్యలు ఆగిపోవన్న విషయం ధ్రువీకరిస్తున్నాయి. ఇక ఇంతకాలం కొనసాగిన మతతత్వ పౌర స్మృతి బదులు లౌకిక పౌర స్మృతి దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉన్నదని మోదీ చేసిన ప్రకటన సంచలనం సృష్టించింది. ప్రతిపక్షాల కులజనగణన డిమాండ్‌ను అడ్డుకునేందుకు మోదీ ఈ ఆయుధాన్ని బయటకు తీసినట్లు కనబడుతోంది. అవినీతిని ఎంత మాత్రమూ సహించేది లేదని మోదీ స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ప్రకటించిన మరునాడే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై మైసూరు భూమి కుంభకోణానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ అవినీతి నిరోధక చట్టంలో బహుళ ప్రాచుర్యం పొందిన సెక్షన్ 17ఏ కింద అనుమతిని మంజూరు చేశారు. మైసూరులో సిద్ధరామయ్య సతీమణి పార్వతి ఆమె పేరున లేని భూమిని ప్రభుత్వానికి ఇచ్చినందుకు బదులుగా 14 స్థలాలు అక్రమంగా పొందారని ఆరోపణలు రాగా, ఈ నిర్ణయం తనది కాదని, బీజేపీ హయాంలోనే ఈ స్థలాలను కేటాయించారని సిద్ధరామయ్య వాదిస్తున్నారు. సిద్ధరామయ్య నిర్ణయం తీసుకోనప్పుడు ఆయనపై 17ఏ క్రింద ఎలా చర్య తీసుకుంటారన్న చర్చ జరుగుతున్నప్పటికీ కర్ణాటక గవర్నర్ నిర్ణయం దేశ వ్యాప్తంగా బీజేపీయేతర ముఖ్యమంత్రులను ఉ లిక్కిపడేలా చేసిందనడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అప్రమత్తంగా ఉండేలా మోదీ చేయగలిగారనడంలో సందేహం లేదు. ఇప్పటికే జారండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు గవర్నర్లు ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంఘర్షణాయుత వైఖరిని అవలంబిస్తున్నారు. మోదీ ఎక్కడి నుంచైనా ఎదురుదాడి చేయగలరని సిద్ధరామయ్య వ్యవహారంతో ప్రతిపక్షాలకు అర్థమైంది. ఇదే సమయంలో కోల్‌కతాలో హత్యాచారానికి బలైన ఒక యువ డాక్టర్ విషాద ఉదంతాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ సహజంగానే విస్తృత యత్నాలు చేస్తోంది. రాజకీయాల్లో అదును చూసుకుని ఎదురు దాడులు చేయడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడం కూడా అవసరం.

## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టాగ్గట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది.

సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

## భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం

రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా.. కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి.

## వివేకా హత్య కేసులో కీలక మలుపు

ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలిని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి.. సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టను వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు ౦-6 ఉదయ్ కుమార్ రెడ్డికి, ౦-7 భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే.. న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరించిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు విచారణ లో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు.. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి.. ఆయన, తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది.

## ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్‌సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

## పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ పక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అను సంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# పాస్టర్లు మంచి సమాజాన్ని నిర్మించాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- క్రైస్తవ్యం అంటే జీవిత విధానాన్ని మార్చేది
- క్రైస్తవ జీవితాలు ఇతరులకు మాదిరిగా ఉండాలి
-దైవజనులు ఇతరులకు ఆదర్శంగా గా ఉండాలి
- నియోజకవర్గ పాస్టర్లకు అన్నివేళలా అండగా ఉంటాను
- ఎంపీ నిధులనుండి నియోజకవర్గంలో క్రైస్తవ కమ్యూనిటీ హాల్ను నిర్మిస్తాం







స్టేషన్ ఘనపూర్ :తెలంగాణ ముచ్చట్లు : స్టేషన్ ఘన్‌పూర్ మండలం, శివునిపల్లి గ్రామములోని కె ఆర్ గార్డెన్స్ లో నియోజకవర్గ పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఎం.పి డా. కడియం కావ్య ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ కడియం కావ్య గెలుపు కోసం ప్రార్ధనలు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఒకే వేదిక పై తండ్రి ఎమ్మెల్యేగా కూతురు ఎంపీగా చూడడం కన్నుల పండుగగా ఉందని మీరు అంటున్నారు. అది మీ అందరి ఆశీర్వాదం వల్లే సాధ్యమైందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఇప్పుడు మా బాధ్యత మరింత పెరిగిందని తెలియజేశారు. ఈ బాధ్యతను గుర్తెరిగి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. భారతదేశంలో మాత్రమే ప్రజాస్వామ్యం పదిలంగా ఉందని వెల్లడించారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక దేశాల్లో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అన్నారు. భారతదేశ ప్రజలు దైవన్ని నమ్మి భక్తితో క్రమశిక్షణతో ఉంటారని, ఏ రకమైన విద్వేషాలకు వెళ్ళకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ ఒకే కుటుంబంలా కలసి ఉండడం వల్లే ఇది సాధ్యం అయిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. రాజకీయ కోట్లాటలు లేని నియోజకవర్గంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్దాం అని పిలుపునిచ్చారు. క్రిస్టియన్ అంటే జీవిత విధానాన్ని నేర్పే మార్గం దర్శకలుగా ఉండాలి అని అన్నారు. చర్చి పాస్టర్ లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నిరుపేద పాస్టర్ లకు అండగా ఉంటానాని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు లేని పాస్టర్లకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుతో పాటు త్వరలో ఘనపూర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తానని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న చర్చిలకు పరిమిషన్లు ఇప్పిస్తానని వెల్లడించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ మొదటి విడుత నిధుల నుండి నియోజకవర్గంలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు ఇస్తానని తెలిపారు. ఎంతో గొప్ప అనుభవం ఉన్న గొప్ప నాయకుడు స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి కృషి చేస్తానని తెలియజేశారు. మా నాన్నగారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి నన్ను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డారని, వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పై పార్లమెంట్ లో గల మెత్తుతానని స్పష్టం చేశారు. ఎంపీగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు బాలస్వామి, కేసి జాన్, బన్నీ దేవవరం, టి ప్రవీణ్, కోర్నేల్, మోజస్, తిమోతి, యాకోబ్ సతీష్ డానియల్, మార్క్, కుమార్, రాజు, లూకా, నియోజకవర్గంలోని మండలాల పాస్టర్ అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం

- ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం
- రామదాసు ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- పాత జ్ఞాపకాలను పదిలం చేయడం సంతోషకరం: ఎంపీ రఘురాం రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** శ్రీ సీతారాముల వారి జీవిత విశేషాలు, భక్త రామదాసు భక్తిని కళ్ళకు కట్టినట్లు కుడ్య చిత్రాలతో కూడిన భక్త రామదాసు ధ్యాన మందిరం ప్రశాంతతకు నిలయంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ధ్యాన మందిరంలోని నిర్మాణ శైలిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్ని శతాబ్దాల కిందట భక్త రామదాసు జీవించిన గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాములోరి మీద ఉన్న అపారమైన దైవ భక్తితో భద్రాచలంలో దేవాలయాన్ని కట్టించారని.. అంతటి మహా భక్తుని ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్త రామదాసు నిర్వాహక కమిటీ బాధ్యుల సూచన మేరకు..ఈ ఆడిటోరియం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని అభయమిచ్చారు. నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఇక్కడ బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా చూస్తామని తెలిపారు. మార్పు రావాలని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు. రాములోరి కోసం భక్తరామదాసు ఎన్ని



ఇబ్బందులు పడ్డారో తెలుసనీ..ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని ప్రకటించారు.

**ఇది చాలా శుభ పరిణామం..: ఖమ్మం ఎంపీ**

శతాబ్దాల కిందట భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి దేవస్థానాన్ని కట్టించిన భక్త రామదాసు పేరిట ధ్యాన మందిరాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉ న్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియ ను కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో చేపట్టి, దరఖాస్తుచేసిన హైదరాబాద్, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దత్తత అనేది ఒక వరమని, అనాధలు అయినటువంటి పిల్లలను తీసుకుని వారికి మంచి భవిష్యత్తు ను ఇవ్వటమే కాకుండా ఆ పిల్లలకి కూడా మంచి తల్లిదండ్రులతో కూడిన కుటుంబంను ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారన్నారు. దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని, ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు. చట్ట ప్రకారం మాత్రమే దత్తత తీసుకోవాలని, శిశు గృహలో ఉన్న పిల్లల్ని చట్ట ప్రకారం దత్తతకి ఇవ్వనున్నట్లు, పిల్లలు దత్తత కావాలనుకున్న ఖమ్మం జిల్లాకు సంబంధించిన వారు మాత్రమే ఖమ్మం శిశు గృహ ద్వారా, బందుత్వ దత్తత కావాలనుకున్న వారు జిల్లా బాలల పరిరక్షణ విభాగంను సంప్రదించాలని ఆయన అన్నారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు https://cara.wcd.gov.in నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పానగల్ మండలం ,వీపన గండ్ల , చిన్నం బావి మండలాలలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యటించారు. పాంగల్ కస్తూర్బా గాంధీ విద్యాలయం వీపన గండ్ల కస్తూర్బా బాలికల విద్యాలయం తో పాటు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరు అయిన పనులను పరిశీలించారు. పనులు త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారును ఆదేశించారు. పానగల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రొహరి ఫినిసింగ్. తాగునీటి బోర్వెల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెనిషింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పీఎం శ్రీ కింద నిర్మిస్తున్న అధనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఫీవర్ సర్వే పెంచాలి పెంచాలి. మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులను ఆది లోనే అరికట్టెందుకు ఆసుపత్రి కి జ్వరం లక్షణాలతో వచ్చిన ప్రతి వ్యక్తికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయించారని ఆదేశించారు..



## పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన వి. చంద్రశేఖర్ రావు, బి. పూల్లరావు, కె.నగేందర్ రావు తో పాటు హెడ్ కానిస్టేబుల్ గా భాధ్యతలు నిర్వహిస్తూ.... ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన బి.భస్వనారయణ, టి. సూర్యచంద్రరావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## రైతు రుణమాఫీ నిరసనను విజయవంతం చేయాలి

### -పెద్దమందడి మండల అధ్యక్షుడు వేణు యాదవ్




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు రుణమాఫీ నిరసనలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు గురువారం పెద్దమందడిలో చేపట్టబోయే ఉదయం 10 గంటలకు రైతు రుణమాఫీ నిరసనను విజయవంతం చేయాలని పెద్దమందడి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ అన్నారు. ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయనందువలన రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిందని వేణు యాదవ్ తెలిపారు. ఈ సందర్బంగా రేపు ఉదయం 10.00గంటలకు పెద్దమందడి మండలం కేంద్రంలో దీక్ష మరియు నిరసన కార్యక్రమం ఉన్నది కావున పెద్దమందడి మండలంలో వివిధ గ్రామాల నుంచి రైతులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## 2 లక్షల రుణమాఫీ అమలు చేశాం

### - అందని వారు అధికారులను సంప్రదించాలి

### - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ ముసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే పక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి‘ అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# నేను చదివింది క్రిస్టియన్ స్కూల్లోనే

### - ఎంపీ కడియం కావ్య





**స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు :** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని గ్రామంలో జీసస్ ఆఫ్ నజరేత్ మినిస్ట్రీ ఆ మందిరంలో పాస్టర్ పిట్టల లూకా (ఉప్పన్న) నూతనంగా నిర్మిస్తున్న మందిరంలో చర్చి దర్వాజా ప్రతిష్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఎంపీ కడియం కావ్యకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన పాస్టర్ కుటుంబ సభ్యులు అనంతరం అక్రమానుదేశించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇలాంటి పరిశుద్ధమైన కార్యక్రమంలో పాల్గొనడం నాకు సంతోషంగా ఉందన్నారు. నేను చదువుకున్నది క్రిస్టియన్ పాఠశాలలోనని మా దిన చర్యలు ప్రార్థనతోనే ఆరంభమయ్యేవని గుర్తు చేశారు. మనందరి మధ్యతరగతి కుటుంబాలు గనుక మీ పిల్లలను మంచి చదువులు చదువుపించాలని సూచించారు చదివే ఈరోజు నన్ను ఈ స్థాయిలో నిలువ పెట్టిందన్నారు. నన్ను ఎంపీగా గెలిపించడానికి క్రైస్తవులందరూ చర్చిలలో మీ ఆ ప్రభువు దగ్గర ప్రార్థించినందుకే మీ ప్రార్థన ఫలమే పార్లమెంటు సభ్యురాలుగా నేను రెండు లక్షల 27 వేల మెజారిటీ నాకు లభించిందన్నారు. కచ్చితంగా క్రైస్తవులకు నా వంతు సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. దేవుని మందిరంలో దర్వాజా ఎత్తే కార్యక్రమానికి నన్ను పిలిచిన స్థానిక పాస్టర్ లూకా దంపతులకు కుటుంబ సభ్యులకు ఈ సమావేశంలో పాల్గొన్న చర్చి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి. మార్కు, డి. భాస్కర్, కె థామస్, సిహెచ్ కుమార్, బి రాజు, లాజర్, మాజీ ఎంపీటీసీ బూర్ల లతా శంకర్, గుర్రం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, సంఘ పెద్దలు గుర్రం సుధీర్, కరణాకర్, విజయ్ కుమార్, పిట్టల రమేష్, రాహుల్, కట్ట కుమారస్వామి, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఆసరా రాదాయే బ్రతుకు భారమాయే

### -ఆసరా మా అండ అనుకున్నవృద్ధులకు ఆసరే అందటం లేదు

### -ఆసరా ను పట్టించుకోని రేవంత్ ప్రభుత్వం.

### -అవసరాలు తీరక ఆగమవుతున్న వృద్ధులు



**స్టేషన్ ఘనపూర్ :తెలంగాణా ముచ్చట్లు :** జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బొంకూరి మహేష్ మాట్లాడుతూ 6 గ్యారంటీలనీ అడ్డం పెట్టుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారం రాగానే ఆసరాను పట్టించుకోవడం లేదు 6 గ్యారంటీలలో అతి ముఖ్యమైనది వృద్ధులకు నెల నెల అందవలసిన ఆసరా పెన్షన్ ఈ యొక్క ఆసరా పెన్షన్ సరిగా సమయానికి అందక వృద్ధులు ఎన్నో ఇక్కట్లు పడుతున్నారు అయ్యా భగవంతుడా అంటూ కాలం నెట్టుకొస్తున్న వృద్ధులు గత ప్రభుత్వంలో ప్రతినెల క్రమం తప్పకుండా మొదటి వారంలోనే అందే పెన్షన్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సమయానికి అందక నెల చివరి వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఎప్పుడు పెన్షన్ పడుతుందో తెలియదు బీపీ షుగర్లతో ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే వృద్ధులు తమ పిల్లలకు భారంగా ఉండకూడదు అని వచ్చిన పెన్షన్ తోనే సంబంధిత వ్యాధులకు మందులు కొనుక్కొని తమ అవసరాలు తీర్చుకునేవారు కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారంటీలలో అతి ముఖ్యమైన ఆసరా పెన్షన్ ని అసలు పట్టించుకోవడమే లేదు అవసరాలు తీరక పల్లెలలోని వృద్ధులు వితంతువులు అష్ట కష్టాలు పడుతున్నారు బ్రతుకు జీవుడా అంటూ కాలం వెళ్ళదిస్తున్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ చంకలు గుద్దుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధుల పట్ల వితంతువుల పట్ల ఎందుకు ఇంత అలసత్వం ప్రదర్శిస్తుందో అర్థం కావడం లేదు, బీపీ షుగర్లతో బాధపడే వృద్ధులు తమ పిల్లలకి వారి బాధను చెప్పుకోలేక మందులు కొనుక్కోలేక నానా బాధలు అనుభవిస్తున్నారు. 2000 పెన్షన్ 4000 చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఆసరా పెన్షన్లను మాత్రం పట్టించుకోకుండా పది నెలలుగా పంగనామాలు పెడుతూనే వస్తుంది, అయినప్పటికీ నిరీక్షణతో నిరాశతో ఎదురుచూస్తున్న చాలీచాలని జీవితాలతో భారమైన బ్రతుకులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు వారు చెప్పినట్లుగా ఆసరా పెన్షన్ ని వెంటనే పెంచి వారికి సకాలంలో అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.




## పిల్లలని బాధ్యతగా పెంచాలి

### -డీసీపీ షేక్ సలీమా

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు :** తల్లిదండ్రులు అమ్మాయిలను ప్రేమగా , అబ్బాయిలను బాధ్యతగా పెంచాలని నగర డిసిపి సలీమా అన్నారు. కాజీపేట లోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విలువైన మార్గదర్శకత్వాన్ని సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలు తమ భద్రతను చూసుకోవాలని తెలంగాణ పోలీస్ శాఖ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని భద్రతా సౌకర్యాలను సద్వినియోగ చేసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా షీ టీమ్స్, అబ్బాయిలు మద్యపానం ధూమపానం ఈరోజుల్లో ముఖ్యంగా సోషల్ మీడియాకు బానిసలు కావద్దని ఆమె సూచించారు. ప్రస్తుతం బాలురు బాధ్యతారహితమైన డ్రైవింగ్ తో ప్రమాదాలకు గురై తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘన, మహిళల గోప్యత లైంగిక వేధింపులు మొదలైన అనేక కేసులను చూస్తున్నందుగా అబ్బాయిలు అమ్మాయిలు సోషల్ మీడియాకు బానిసలు కావద్దని ఆమె విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులతో పాటు పిల్లల సంక్షేమానికి కూడా సమానంగా బాధ్యత వహిస్తారన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ క్యాంపస్ లో ఉన్నత ప్రమాణాలు క్రమశిక్షణ సాధించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య డాక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపల్ ఆర్ వేలు, పరిశ్రమలు వినయ్ కుమార్ ఎస్ హెచ్ ఓ మడికొండ కిషన్, డాక్టర్ విజయలక్ష్మి, మహేంద్ర రెడ్డి, భాగ్యలక్ష్మి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

### - లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి

### - హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ

**హైదరాబాద్,:తెలంగాణా ముచ్చట్లు :** బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డ్గి÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డ్గి÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్పూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# స్త్రీ నిధి రుణాలను 50 శాతం రికవరీ చేయాలి

### - జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ తెలంగాణ ముచ్చట్లు :స్త్రీ నిధి రుణాలను 50 శాతం రికవరీ చేయాలని లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు,జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్జిల్లా పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో స్త్రీ నిధి జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 12 మండలాల వారీగా మొత్తం టీఎల్ఎఫ్ లు ఒకటి, ఎస్ఎల్ఎఫ్ లు 36 కాగా సెర్ప్ కింద వీఓలు 466 మంది ఉన్నారన్నారు. మహిళా శక్తి పథకం కింద కొత్త ఎంటర్ప్రైజ్ లకు స్త్రీ నిధి అధిక రుణాలను నిబంధనల మేరకు మంజూరు చేయాలన్నారు. క్రెడిట్ ప్లాన్ పెంచాలన్నారు. తక్కువ శాతం స్త్రీ నిధి రుణాల రికవరీ ఉన్న మండలాలు తప్పనిసరిగా 50 శాతం రికవరీకి చేరుకోవాలని సూచించారు. అలాగే 33 నుంచి 55 శాతం రుణాల రికవరీ ఉన్న మండలాలు కచ్చితంగా 65 శాతం లక్ష్యాన్ని సాధించాలని, రఘునాథపల్లి, జనగామ మండలాలు 85 శాతం రుణాల రికవరీ సాధించాలని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్ 10 నుంచి 15 లోపు పూర్తవ్వాలని పేర్కొన్నారు. అదే విధంగా పెండింగ్ రుణాల రికవరీకి విజిట్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించి పరిష్కరించాలన్నారు. ప్రతి వీఓ ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే స్త్రీ నిధి రుణాల రికవరీ సరిగా చేయకుండా, క్రెడిట్ ప్లాన్ రుణాలను మంజూరు చేయకపోయినా, లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేసినా, అటువంటి వీఓఏలను తొలగిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. అంతకుముందు మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. అనంతరం సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి తగిన సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ వినోద్ కుమార్, డీవీహెచ్ఓ ఎస్ఎల్ మనోహర్, అడిషనల్ డీఆర్డీఏ సెర్ప్శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షులు ఏపీఎంలు, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ట్యాంకులను నింపడంపై వెంటనే కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం,తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో ట్యాంకులను నింపడంపై వెంటనే కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఎల్.సి, హెచ్.ఎన్.ఎస్.ఎస్, మైనర్ ఇరిగేషన్ శాఖల పరిధిలో ఉన్న ట్యాంకులను నింపడం కోసం కార్యాచరణ ప్రణాళిక తయారీపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్.ఎల్.సి, హెచ్.ఎన్.ఎస్.ఎస్, మైనర్ ఇరిగేషన్ శాఖల పరిధిలో ఉన్న ట్యాంకులను ఏ తేదీ నుంచి ఎప్పటిలోగా నింపుతారు, వర్షపాతం, ఇతర వివరాలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక అందించాలన్నారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్ పరిధిలో ఎక్కడెక్కడ కెనాల్ లో వాటర్ లీకేజీ అవుతుంది అనేది గుర్తించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలో 301 ట్యాంకులు ఉండగా, వాటికి సంబంధించిన ప్రత్యేక మ్యాప్ ను సిద్ధం చేయాలని, అందులో హెచ్.ఎల్.సి, హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్స్, రిజర్వాయర్లు, నదులు వివరాలు, ఫారెస్ట్ బ్లాక్స్, తదితర అన్ని వివరాలను పొందుపరచాలన్నారు. జిల్లాలో ఆయా శాఖల పరిధిలో కెనాల్స్ సిస్టం పూర్తిస్థాయిలో పనిచేయడానికి ఏం చేయాలి అనేది లోతుగా ఆలోచించాలన్నారు. వేదవతి, హగిరి నది ఒడ్డులో చెట్ల పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. హగరీ నది నుంచి నీరు వృధాగా వెళ్లకుండా మధ్యలో అక్కడక్కడ చెక్ డ్యాంలను ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఏవైనా పనులు చేపట్టే అవకాశం ఉంటే వాటిని చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ దేశే నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఈఈలు స్వరూప్, ప్రతాప్, శ్రీనివాసులు, రమణారెడ్డి, అబ్దుస్ షమీ, ఆయా శాఖల డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ యాప్ లో దరఖాస్తుదారుల వివరాలను సరైన విధంగా నమోదు చేయాలి

### -జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ తెలంగాణ ముచ్చట్లు :ప్రతి మండల కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ గురించి హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎల్ఆర్ఎస్ యాప్ లో దరఖాస్తుదారుల వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుపింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ ల్యాండ్ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీంయాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం ఎల్ఆర్ఎస్ కింద 52,000 దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ఈ ఎల్ఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. పంచాయతీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, ఇరిగేషన్ ఏఈలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు అవగాహన కల్పించేందుకు వివరాల్లో కరెక్షన్స్ కోసం సంబంధించిన పత్రాలను సమర్పించాలని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి మండల కార్యాలయంలో ఈ ఎల్ఆర్ఎస్ గురించి హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు తగిన సూచనలు అందించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా సర్వే నంబర్ ల ప్రకారం దరఖాస్తుల వివరాలను నమోదు చేయాలని, దీంతో ఫీల్డ్ విజిట్ లో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ ల్యాండ్స్, నిషేధిత ఆస్తుల వివరాల్లో భూములను కాపాడాలన్నారు. ఘనపూర్ (స్టేషన్), చిల్పూర్, జాఫర్గడ్ లు కుడా మాస్టర్ ప్లాన్ కిందికి వస్తున్నందున విలేజ్ మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు వెడల్పును సరిచూసుకోవాలన్నారు. శనివారానికల్లా ప్రతి గ్రామ పంచాయతీల వారీగా వంద దరఖాస్తుల లక్ష్యంగా ఎల్ఆర్ఎస్ యాప్



లో ప్రణాళికాబద్ధంగా నమోదు చేయాలన్నారు. త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేసిన మూడు మండలాల బృందాలను ఎంపిక చేసి పురస్కరిస్తామని తెలిపారు. అనంతరం పాము కాట్లు, కుక్కల బెడదపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాము, కుక్క కాటు వేసిన వెంటనే ఏరియా ఆసుపత్రికి తీసుకురావాలని, సొంత వైద్యం, పసరు మందులు ఉపయోగించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామాల్లో ప్రజలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం దృష్ట్యా జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున గ్రామాల్లో దోమల నివారణకు నీరు నిల్వకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీలలో పిచికారీ, ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఈ ఎల్ఆర్ఎస్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. ఈ అవగాహన సమావేశంలో జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, ఈడీఎం గౌతమ్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, నీటిపారుదల ఏఈలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఎన్నికలపై బిజెపి దృష్టి

### కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014-20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఏలూరు రైల్వేస్టేషన్ లో హాల్టు

ఏలూరు, తెలంగాణ ముచ్చట్లు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అవిశ్రాంత కృషి ఫలితంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ను ఏలూరులో నిలుపుదల చేయుటకు రైల్వేశాఖ అంగీకరించింది. ఈ మేరకు రైల్వే బోర్డు జాయింట్ డైరక్టర్ (కోచింగ్) వివేక్ కుమార్ సిన్హా ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అనతికాలంలో సాధించిన రెండో విజయం. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటంలో పుట్టా మహేష్ కుమార్ ది ప్రత్యేకమైన శైలి. ఏలూరు లో వందే భారత్ రైలు నిలుపుదల కోసం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముందుగా రైల్వే బోర్డు ఛైర్మన్ మరియు సిఇవో జయ వర్మ సిన్హా తదుపరిగా రైల్వే మంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్ లను కలిసి రైలు నిలుపుదల కోసం పలు దపాలుగా చర్చలు జరిపారు. తదుపరి పార్లమెంట్‌లో కూడాఎంపీ తనగళాన్ని సమర్ధవంతంగా వినిపించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అహర్నిశల కృషి ఫలితంగా సాధించిన విజయంపై జిల్లాలోని వర్తక వాణిజ్య వర్గాలతో పాటుగా ప్రజలందరిలో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. జనవరి 18, 2023న ప్రారంభించిన వందేభారత్ రైలు ఏలూరు హాల్టుకు గత 20 నెలలుగా ఏలూరు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఏలూరు ప్రజలు వందేభారత్ రైలు కోసం అటు విజయవాడ, ఇటు రాజమండ్రి వెళ్ళేవారు, ఇప్పుడు వారికి ఉపశమనం లభిస్తుంది. ఏలూరుకు వందేభారత్ రైలు నిలుపుదల సాధించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై జిల్లా ప్రజలు అభినందనలతో ముంచెత్తారు. ఏలూరు జిల్లా ప్రజల తరుపున రైల్వే మంత్రి శ్రీ ఆశ్వని వైష్ణవ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఎంపీ సంబంధిత కేంద్రమంత్రులు, వాణిజ్య కార్యదర్శులను పదే పదే కలసి వర్జీనియా పొగాకు రైతులకు 110 కోట్ల లబ్ది సాధించిన విషయం తెలిసిందే.

# బాలు ఫ్యామిలీ డాబా ప్రారంభించిన ఎమ్మెల్యే





కావలి, తెలంగాణ ముచ్చట్లు : కావలి పట్టణంలోని రూపాయి మిద్దె సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన బాలు ఫ్యామిలీ రెస్టారెంట్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు బుధవారం ప్రారంభించారు.. డాబా ఆకర్షణీయంగా ఉందని ప్రశంసించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు..

# శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి లక్ష విరాళం

శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : ఈ నగదు చెక్కు ను డొనేషన్ సూపర్డెంట్ టీ.హిమబిందు కు అందజేయడం జరిగింది. శ్రీ భ్రమ రాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనానికి విచ్చేసినటువంటి భక్తులకు ప్రతిరోజు నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116/-లను శ్రీ పి. విశ్వంభర,గుజరాత్ వారు అందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి.హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# అమెరికాలో భారతీయ డాక్టర్ వికృతచేష్టలు

**- చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు రికార్డ్**
**- అరాచకాలు వెలుగులోకి రావడంతో అరెస్ట్**

వాషింగ్టన్, తెలంగాణ ముచ్చట్లు : అమెరికాలో ఓ భారతీయ వైద్యుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు. గత కొన్నేళ్లుగా చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు, వీడియోలను రహస్యంగా రికార్డ్ చేశాడు. ఎట్టకేలకు భార్య ఫిర్యాదుతో అతడి అరాచకాలు వెలుగులోకి రావడంతో ఇటీవల ఆక్లాండ్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ 2011లో వర్క్ వీసాపై అమెరికా వెళ్లాడు. తొలుత కొన్నేళ్ల పాటు అలబామాలో నివాసమున్న అతడు 2018లో మిషిగాన్‌కు మకాం మార్చాడు. ఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని పలు ఆసుపత్రుల్లో ఫిజీషియన్‌గా పని చేస్తున్నాడు. అయితే, గత కొన్నేళ్లుగా అతడు లైంగిక దారుణాలకు పాల్పడ్డాడు. తాను పనిచేసే చోట ఆసుపత్రి గదులు, బాత్రూమ్‌లు, చేజింగ్ ఏరియా వంటి ప్రదేశాల్లో రహస్యంగా కెమెరాలు పెట్టి అనేక మంది మహిళలు, చిన్నారుల నగ్న వీడియోలను రికార్డ్ చేశాడు. మహిళలు స్పృహలో లేనప్పుడు వారిపై అభ్యంతరకంగా ప్రవర్తించి ఆ దృశ్యాలను రికార్డ్ చేసేవాడు. ఆసుపత్రుల్లో పేషెంట్లను కూడా లైంగిక వేధించేవాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అతడి భార్యకు ఈ విషయం తెలియడంతో ఆ వీడియోలను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆగస్టు 8న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం అతడి ఇంటిని సోదా చేయగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి నివాసంలో ఓ కంప్యూటర్, ఫోన్లు, 15 ఎక్స్‌టర్నల్ స్టోరేజీ డివైజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అందులో వేలాదిగా వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. ఒక సింగిల్ హార్డ్ డ్రైవ్‌లో 13వేల వీడియోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్లౌడ్ స్టోరేజ్‌లోనూఈదృశ్యాలను అప్‌లోడ్‌చేసిఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అతడిపై నేరాభియోగాలు మోపి జైలుకు పంపించారు. అతడి బాధితుల సంఖ్య చాలా ఎక్కువ ఉందని, దీనిపై పూర్తిగా దర్యాప్తు చేసేందుకు కొన్ని నెలలు పట్టొచ్చని అధికారులు చెబుతున్నారు.

# గ్రామ సభలు,ఉచిత ఇసుక విధానం అమలుపై కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం




అమరావతి, 21 ఆగస్టు: రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు,ఈనెల 23 నుండి జరిగే గ్రామ సభలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. బాపట్ల జిల్లా నుంచి కలెక్టర్ శ్రీ జే వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ శ్రీ బి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

# పిఎం జన్ మన్ తో గిరిజనుల అభివృద్ధికి కృషి

**- పివిటిజిల సమీకృత అభివృద్ధే ధ్యేయం**

**- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**






ఏలూరు, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలోని పివిటిజి అవాసాల్లోని అర్హులైన వారందరికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల ద్వారా లబ్ధికలిగించేందుకు మిషన్ మోడ్ లో చర్యలు తీసకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. పిఎం జన్ మన్ పథకం అమలుపై బుధవారం రాష్ట్ర ఉన్నతాధికారులు , కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స అనంతరం పిఎం జన్ మన్ యోజన అనుసంధానమైన వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఈ పథకం అమలుపై సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కాఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికి విద్యుత్, సోలార్,మొబైల్ టవర్లు, తదితర ఏర్పాట్లు కు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పివిటిజి(పర్టిక్యులర్లి వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్) కింద బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులకు ఆయా పథకాలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు విద్యా, ఆరోగ్యం, తదితర సర్వీసులను సంతృప్తిస్థాయిలో అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, విద్యా, ఆరోగ్యం, గృహాల కల్పన, శతశాతం కల్పించేందుకు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కుటుంబం యూనిట్ గా ప్రణాళిక అమలు చేయాలన్నారు. జిల్లాలో 86 పివిటిజి నివాసిత ప్రాంతాల్లో 9347 మంది పివిటిజి జనాభా కలిగియున్నారని, వారిలో ఇంతవరకు 5320 మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పూర్తయిందన్నారు. మిగిలినవారు కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అర్హులైన వారందరికి ఆయూష్మాన్ భారత్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ, డిఎంహెచ్ఓ ఎస్. శర్మిష్ట, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పివిఎస్ నాయుడు, గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఇఇ కెవిఎస్ఎన్ కుమార్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి,ఎన్టిఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.రాజీవ్ ,తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగ ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ముఖ్యమంత్రి సోమశిల పర్యటన జిల్లా రైతాంగానికి మేలు - సోమశిల జలాశయ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం - పర్యాటక కేంద్రంగా సోమశిల అభివృద్ధికి చర్యలు - గత ప్రభుత్వానికి ప్రాజెక్టుల పట్ల అవగాహన, చిత్తశుద్ధి లేదు - కనీసం పోలవరం ప్రాజెక్టును కూడా ఐదేళ్లలో పట్టించుకోలేదు - గత ప్రభుత్వ నష్టాలను ఒక్కొక్కటి సరిచేస్తూ రాష్ట్రంలో సుపరిపాలనకు సీఎం కృషి - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**







నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : రైతాంగ ప్రయోజనాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లా ప్రజల జీవనాడి అయిన సోమశిల జలాశయాన్ని అధికారం చేపట్టిన 70రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించడం ఇందుకు నిదర్శమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం నగరంలోని సంతపేటలో గల క్యాంపు కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే డి.వి.కృష్ణారెడ్డితో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమశిల జలాశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆకస్మికంగా పరిశీలించి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం పర్యటనతో సోమశిల జలాశయ అభివృద్ధి పనులు త్వరలోనే మొదలుకానున్నాయన్నారు. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే సోమశిల జలాశయ భద్రతపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్రంలోని రెండు భారీ జలాశయాల్కైన సోమశిల, కండలేరు జలాశయాలు జిల్లాలోనే ఉండడం జిల్లాకు గర్వకారణమన్నారు. జిల్లా అవసరాలతో పాటు చెన్నై, తిరుపతి జిల్లా ప్రజల అవసరాలకు ఈ జలాశయాల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం జలాశయంతో పాటు ఈ జలాశయాలను నిర్లక్ష్యం చేశారన్నారు. పట్టిసీమ నుంచి జలాలను తీసుకొచ్చే ప్రయత్నం గత ఐదేళ్లలో చేయలేదన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి.. నీటిని రాయలసీమకు పూర్తిగా ఇవ్వలేదన్నారు. అన్నమయ్య డ్యాం తెగిపోవడంతో ఆ నీరంతా సోమశిల కు వచ్చి చేరిందని, దీంతో భారీగా నీటిని విడుదల చేయడంతో అప్రాన్ దెబ్బతిందన్నారు. గత మూడేళ్లుగా సోమశిల జలాశయానికి మరమ్మతులు చేయాలని చెబుతూనే ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఆ కల నెరవేరుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వచ్చి జలాశయాన్ని పరిశీలించారన్నారు. సోమశిల జలాశయ గేట్లు పాడయ్యాయని, ఇది మరో అన్నమయ్య డ్యాం లాగా మారుతుందని పోరాటం చేశామన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల.. కండలేరు.. జలాశయాలను సందర్శించారన్నారు. వంద రోజుల్లో అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించాం..కానీ 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి భద్రతను కూడా పక్కనబెట్టి జలాశయాన్ని సందర్శించి, సత్వరమే అప్రాన్ మరమ్మతు పనులు చేయాలని ఆదేశించారన్నారు. ఈ సెప్టెంబరులోగా 25వేల నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వేయాలని అధికారులను సీఎం ఆదేశించాలన్నారు. 2025 మార్చిలోగా 37వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. క్రస్టుగేట్లతోపాటు గ్రీజు పెట్టేందుకు ఇతర మరమ్మతులకు నిధులను విడుదల చేస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన రూ. 2.42 కోట్లను సీఎం విడుదల చేస్తామని చెప్పారన్నారు. అవసరమైతే షార్ట్ టెండర్ల ద్వారా పనులు చేపట్టాలన్నారు. సోమశిల నుంచి కండలేరుకు నీరు అందించే కుడివైపు హెడ్ రెగ్యులేటర్ మరమ్మత్తుల కోసం రూ. 5.40 కోట్లను మంజూరు చేశారన్నారు. సౌత్ ఫీడర్‌లో కెనాల్ స్లూయిస్‌లన్నీ రిపేర్లు చేయడానికి రూ. 18లక్షలు మంజూరుకు సీఎం అనుమతులు ఇచ్చినట్లు మంత్రి ఆనం చెప్పారు. సోమశిల కుడి రిట్కెనింగ్ వాల్ మరమ్మతులకు రూ. 9.50 కోట్లతో ప్రతిపాదనలు పంపగా, ఆ పనులు కూడా మొదలుపెట్టాలని సీఎం చెప్పారన్నారు. సోమశిలకు శ్రీశైలం జలాశయం నుంచి నీరు వస్తోందని, ఇప్పటికే 26 టి.ఎం.సి.ల కు నీటి నిల్వ చేరిందన్నారు. కండలేరులో నీరు లేకపోవడంతో సోమశిల నుంచి 2 వేల క్యూసెక్కుల నీటిని కండలేరు ద్వారా తిరుపతికి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఆనం సంజీవరెడ్డి హైలెవెల్ కెనాల్ పనులు నిలిచిపోయాయన్నారు. మొదటి దశ కాకుండానే రెండో దశ పనులు గత ప్రభుత్వ హయాంలో చేపట్టారన్నారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులు చేపట్టి పడమటి నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తి చేసి మెట్ట ప్రాంతంలోని 20వేల ఎకరాలకు ఈ ఏడాది సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి అధికారులు ఆదేశించారన్నారు. 500 కోట్లు ఈ హైలెవల్ కాలువ పనుల భూసేకరణ, రిజర్వాయర్ల నిర్మాణానికి ఖర్చు అవుతుందని, నిధులు విడుదల చేస్తామని పనులు మొదలుపెట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారన్నారు. అలాగే సోమశిల పర్యటనలో ప్రజలతో ప్రజావేదిక నిర్వహించిన సీఎంకు పలువురు తమ ప్రాంతానికి 30 పడకల ఆసుపత్రి, వెటర్నరీ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరగా, మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. అలాగే సోమశిలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అటవీశాఖ, టూరిజం, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించి సోమశిల టూరిజం అభివృద్ధికి నాంది పలికారన్నారు. సోమేశ్వర ఆలయ నిర్మాణానికి కూడా సీఎం భరోసా ఇచ్చారని మంత్రి చెప్పారు. నెల్లూరు, సంగం బ్యారేజీలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించడం సమంజసమే అని విలేఖర్ల ప్రశ్నకు సమాధానం చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 90శాతం పనులు చేస్తే గత ప్రభుత్వ హయాంలో 10 శాతం పనులు కూడా చేయకుండా సంగం, నెల్లూరు బ్యారేజ్‌లను ప్రారంభించినట్లు చెప్పారు. రెండునెలల్లోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టిందన్నారు. పెంచిన పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్లు, మెగా డిఎస్సీ, ఉచిత ఇసుక పంపిణీ వంటి హామీలను అమలు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన నష్టాలను ఒక్కొక్కటిగా పూడ్చుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా రాష్ట్రంలో సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విజన్ వున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, ప్రజల నుంచి సలహాలు తీసుకుని సుపరిపాలనకు కొత్త భాష్యం చెప్పిన సీఎం చంద్రబాబు అని కొనియాడారు.

# సినిమా న్యూస్



## పాండే బ్యూటీ భంగిలిమలు వావ్ అనిపించలా!




నేటితరంలో స్పీదున్న భామగా అనన్య పాండే పేరు ఎంతో పాపులరైంది. నటవారసుల్లో అనన్య యూనిక్ బ్యూటీ అన్న టాక్ వినిపిస్తోంది. వరుస ఫోటోషూట్లతో అమ్మడు నిత్యం నెట్టింట వైరల్ అవుతుంటుంది. అనుభవం కొద్ది రాటు దేల్తారు అన్నట్లు అనన్య కూడా ఫ్యాషన్ వరల్డ్ లో అలాగే రాటుదేలుతోంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ వేస్తుంది. సెగలు పుట్టించే ఫోటోలతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. తాజాగా అమ్మడు మరికొన్ని ఫోటోలతో నెటి జనులు ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా స్కిన్ టైట్ దుస్తుల్లో స్టైలిష్ గా అలరిస్తుంది. వైట్ కలర్ బనియన్ పై మల్టీకలర్ డిజైన్ తో కూడిన టైట్ ఫిట్ ప్యాంట్ ధరించింది. ఇతర మ్యాకప్ అలంకరణ అంతే హైలైట్ అవుతుంది. కాళ్లకు హీల్స్ ధరించింది. కెమారాకి అమ్మడు వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కొన్ని స్టైలిష్ ఫోజులు అంతే ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా తన సినిమాని ప్రమోట చేసుకుంటుంది. మీరు కాలీ మీ బె ట్రైలర్ చూసారా? అంటూ నెటి జనుల్ని అడిగింది. చూసిన వాళ్లంతా చూసినట్లు..చూడని వాళ్లంతా చూడనట్లు సమాధానం ఇచ్చారు. అయితే ఆ ట్రైలర్ కంటే నెట్టింట మీరు చూపించే టీజరే బాగుందంటూ? ఓ నెటి జనుడు ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ ఫోటోలు, కామెంట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక బాలీవుడ్ లో అమ్మడి కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో లైగర్ ఫ్లాప్ అయిన అనంతరం అక్కడ ఏమాత్రం సమయం వృద్ధా చేయకుండా బాలీవుడ్ కి వెళ్లిపోయింది. లక్కీగా అవకాశాలు బాగానే అందుకుంది. ఇప్పుడిప్పుడే సక్సెస్ బ్యూటీగా పికప్ అవుతుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెండు..మూడు సినిమాలున్నాయి.

## మరో సినీజంట విడాకులకు దరఖాస్తు



సెలబ్రిటీ ప్రపంచంలో వరసగా విడాకుల వార్తలు వినాల్సి వస్తోంది. ఇప్పుడు మరో సినీజంట విడిపోతున్నట్టు సమాచారం. ప్రముఖ పాప్ గాయని జెన్నిఫర్ లోపెజ్ తన భర్త నుంచి విడాకుల కోసం దరఖాస్తు చేసారు. ఈ విషయాన్ని పలు అంతర్జాతీయ మీడియాలు ధృవీకరించాయి. పీపుల్ మ్యాగజైన్ వివరాల ప్రకారం.. జెన్నిఫర్ లోపెజ్ వైవాహిక బంధాన్ని కొనసాగించాలనుకుంటున్నారు. కానీ అఫ్లెక్ నుండి దానికి ఎటువంటి సంకేతం రాలేదు. వేచి చూసి విసిగిపోయిన జెన్నిఫర్ లోపేజ్ విడాకుల కోసం దాఖలు చేయాలని నిర్ణయించుకుంది. జెన్నిఫర్ ఇప్పటికే చాలా నిరాశగా విచారంగా ఉంది. కానీ బెన్ తమ బంధాన్ని కొనసాగించాలనుకుంటున్నట్లు ఆమెకు ఎటువంటి సంకేతాలు ఇవ్వలేదు! అని సన్నిహిత వ్యక్తి ఒకరు పేర్కొన్నారు. కలిసి ఉండేందుకు జెన్నిఫర్ చాలా ప్రయత్నించింది. కానీ పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. అయితే విడిపోయినా కానీ ఎప్పటిలానే తమ పిల్లలకు వారు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. జెన్నిఫర్ విడాకులకు సిద్ధమైంది. కానీ తాజా కథనాలపై ఇంకా స్పందించలేదు. చివరకు ఈ జంట రెండవ వివాహ వార్షికోత్సవం వేళ విడిపోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. 2022 ఆగస్టు 20న జార్జియాలో ఈ జంటకు వివాహం జరిగింది. కాబట్టి జెన్నిఫర్ అదే రోజున విడాకుల కోసం దాఖలు చేయడం యాధృచ్ఛికంగా అనిపించడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. టిఎంజెడ్ వివరాల ప్రకారం.. జెన్నిఫర్ లోపెజ్ విడాకుల పత్రాలను దాఖలు చేసింది. దీనర్థం ఆమె స్వయంగా వాటిని కోర్టులో దాఖలు చేసింది... న్యాయవాది ద్వారా కాదు. డాక్యుమెంట్‌లలో విడిపోయిన తేదీ 26 ఏప్రిల్ 2024గా పేర్కొన్నారు. బెన్ -జెన్నిఫర్ వారి హాస్య చిత్రం గిగ్లీ సెట్స్‌లో మొదటిసారి కలుసుకున్న 20 సంవత్సరాల తర్వాత వివాహం చేసుకున్నారు. సినిమా సెట్స్‌లో వారు స్నేహితులుగా మారడమే గాక, చివరికి డేటింగ్ ప్రారంభించారని సమాచారం. ఈ జంట విడిపోయి ఇతర వ్యక్తులతో డేటింగ్ చేసారు. బెన్ అటుపై జెన్నిఫర్ గార్నర్‌ను వివాహం చేసుకున్నాడు. కానీ తిరిగి విడిపోయారు. ఆ తర్వాత లోపేజ్ తో బెన్ సంబంధం కొనసాగింది.

## ఆ పాటకి తమన్నా కి 2 కోట్లా?



టాలీవుడ్ లో మిల్కీబ్యూటీ తమన్నా ఇప్పటికే ఐటం పాటలకు బ్రాండ్ గా మారిపోయిన సంగతి తెలిసిందే. అమ్మడి సెకెండ్ ఇన్నింగ్స్ సౌత్ లో అలా ముందుకు తీసుకెళ్తుంది. అందుకు గానూ భారీగానే పారితోషికం ఛార్జ్ చేస్తుంది. అమ్మడు హిప్ మూవ్ మెంట్ తోనే బోలెడంత పాపులారిటీ సంపాదించింది. ఐటం పాటల్లో తనమైన మార్క్ గ్లామర్ అపిరియన్స్ తో ఆకట్టుకోవడంతోనే ఆరేంజ్ లో డిమాండ్ కనిపిస్తుంది. తాజాగా బాలీవుడ్ లో సైతం అదే క్రేజ్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఇటీవలే రిలీజ్ అయిన స్త్రీ-2 లో “ఆజ్ కీ రాత్%-% పాటతో ఉత్తరాది ప్రేక్షకుల్ని అలరించిన సంగతి తెలిసిందే. తొలి పాటతోనే అమ్మడు వాయు వేగంతో దూసుకుపోయింది. దీనికితోడు సినిమా సక్సెస్ అవ్వడంతో ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. మరి ఈ పాటకు అమ్మడు పారితోషికం ఎంత తీసుకుందంటే? అక్షరాల రెండు కోట్లు ఛార్జ్ చేసినట్లు వార్త లొస్తున్నాయి. ఈ విషయంలో తమన్నా నిర్మాతలెక్కడా బేరాలు ఆడకుండా సింగిల్ సిట్టింగ్ లోనే ఒకే చేసారుట.%-% లస్ట్ స్టోరీస్%-% వరకూ తమన్నాకి అక్కడంత డిమాండ్ లేదు.

## సంగీత ఫోన్ చేస్తే అమర్యాదగా మాట్లాడారా?



ఒకప్పుడు హీరోయిన్‌గా రాణిం చిన సంగీతం ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. హీరోయిన్లకు అమ్మగా, తోడి కోడలిగా, అక్కగా, చెల్లిగా నటిస్తోంది. ఇండస్ట్రీలో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతుంది. నటిగా మంచి పేరుంది. సౌత్ లో దాదాపు అన్ని భాషల్లోనూ నటించింది. తెలుగు, తమిళ్, కన్నడం, మలయాళం అన్ని భాషల్లోనూ వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంది. అయితే అన్ని భాషలకంటే తెలుగు భాషకే మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. తెలుగు..తమిళ్ తో పోల్చినా మొదటి ఛాయిస్ టాలీవుడ్ అంటోంది. ఈ క్రమంలో తమిళ ఇండస్ట్రీపై సంచలన ఆరోపణలు చేసింది. %-%తమిళ్ కంటే తెలుగులోనే ఎక్కువ గౌరవం లభిస్తుంది. తమిళ్ అంటే ఇష్టం లేదన్న కారణంగా అక్కడ ప్రేక్షకులు నా మీద కోపగించుకోవచ్చు. కానీ నిజం చెప్పాలి కాబట్టి చెబుతున్నాను. కోలీవుడ్ లో కొందరు అవకాశాల కోసం ఫోన్ చేస్తే అమర్యాదగా మాట్లాడుతారు. ఒక సినిమా అవకాశం ఇచ్చినా? జీవితాంతం వాళ్లే అవకాశాలిచ్చి పోషిస్తున్నట్లు మాట్లాడుతారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com